
# నాట్ నౌ డార్లింగ్

-సూరేపల్లి విజయ



కాలనీలో అబ్బాయిలంతా ఆ ఇంటి ముందు చేరి పెరేడ్ మొదలుపెట్టారు. పది దాటితే ఉమెన్స్ కాలేజీ ముందు ఉమెన్స్ వర్కింగ్ హాస్టల్ ముందు బీటేసి డ్యూటీ చేసే కుర్రకారు బుద్ధిగా ఆ ఇంటి ముందు పెరేడ్ చేయడానికి కారణమేమిటి? అని అందరూ ఆశ్చర్యపోయేలోగా...

ఓ వ్యాన్ వచ్చి ఆగింది ఆ ఇంటి ముందు. ఆ వ్యాన్ వెనుకే ఆటో వచ్చింది. అందరూ టెన్షన్‌లో నుండి అటెన్షన్‌లోకి వచ్చారు. ఆటోలో నుంచి దిగింది ముప్పయ్యేళ్లు దాటిన ఓ ప్రౌఢ. అలా అలవోకగా తన కుడి పాదాన్ని నేలమీద పెట్టింది. తెల్లని పొడవైన పాదాలు నాజూకుగా కంది పోయేలా వున్నాయి.

''ఒరేయ్! టెన్షన్ లోపల దంచేస్తోంది. ఆంటీ ఫేసింకా బయటపెట్టలేదేమిట్రా?'' ఓ కుర్రాడు పక్కనున్న కుర్రాడి చెవి కొరికాడు.

''చంపేస్తానంతే... నేనసలే కాన్‌సెంట్రేషన్‌తో ఆంటీని చూస్తుంటే మధ్యలో నీ డిస్టర్బెన్స్ ఏమిటి? కళ్లద్దాలు సరిగ్గా పెట్టుకుని చూడు'' కసురుకున్నాడు పక్కనున్న మరో కుర్రాడు.

హ్యాండ్‌బ్యాగ్‌ను అలా చేతిలో తిప్పి భుజంమీదకి లాక్కుని దిగిందా ఆంటీ. ఒక్క క్షణం కాలనీ కుర్రకారు అలాగే వుండిపోయారు.

అయిదున్నర అడుగుల ఎత్తులో మంచి పర్సనాలిటీ, సృష్టిలో వున్న అందాన్ని అంతా ఆమె స్వంతం చేసుకున్నట్లు, నవ్వితే బుగ్గలు సొట్టలు పడుతున్నాయి. పొడవైన చేతివేళ్లు, ముట్టుకుంటే కందిపోయే శరీరం, ఆమె కదులుతుంటే అబ్బాయిల గుండెల్లో ఎక్కడో సన్నటి ప్రకంపన!


''స్టేట్స్ నుంచి వచ్చింది. పేరు స్టెల్లా అట. మొగుడు పోయాడట. ఆయన తాలూకు ఆస్తుల వ్యవహారాలు చూడ్డానికి వచ్చిందట'' పక్కింటి ఆవిడ ఎదురింటావిడతో చెబుతోంది.

''చూస్తే మంచి వగలాడిలా వుంది. మన కాలనీలో మగవాళ్లను జాగ్రత్తగా చూసుకోవాలి. హమ్మో... ఎలా తయారైందో చూడు. ఆడాళ్లం మనకే మతిపోతోంది. మీ ఆయన్ని జాగ్రత్తగా చూసుకో. అసలే కాలు నిలువని మనిషి'' ఎదురింటావిడ కామెంట్.

''ఆ బట్టలు చూడు శరీరమంతా కనిపించేలా'' పక్కింటావిడ కామెంట్.

ఇలా ఆమె గురించి ఓ అరగంట మాట్లాడుకున్నారు. ఈలోగా ఆ వ్యాన్‌లో వచ్చిన


## అడల్ట్స్ ఓన్లీ!



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయలేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

కొద్దిపాటి సామాను ఆ ఇంట్లోకి చేరి పోయింది. ఇక్కడో గమ్మత్తు జరిగింది. ఆ సామానంతా తమ భుజస్కంధా లమీద మోసింది కాలనీ కుర్రాళ్లే!

''మీ అందరికీ చాలా థాంక్స్. అన్నట్లు నా పేరు స్టెల్లా. ఆంటీ అన్నా ఫర్వాలేదు. నా వయసు ముప్పయి ఆరు. స్వీట్ సిక్స్‌టీన్ కాదుకానీ స్వీట్ సిక్స్ మాత్రం నా వయసులో చివరి అంకెగా వుంది'' అంటూ చొరవగా తనని తాను పరిచయం చేసుకుని చేయి ముందుకు చాపింది.




అంతే సినిమాహాల్లో క్యూల్లా ఒకరి నొకరు పోట్లాడుకుని ఆమెకు షేక్‌హ్యాండివ్వడానికి పెద్ద తోపులాటే జరిగింది. ఆ చేతిని అలాగే పట్టుకుని ఊహల్లో తేలిపోయారు.

నవ్వుతూ బై చెప్పి లోపలకి నడిచింది.

ఇదంతా చూస్తున్న ప్రత్యూష్ ఒక్కక్షణం తనని తాను మర్చిపోయాడు. లవ్ ఎట్ ఫస్ట్ సైట్. ఇది ప్రేమా? ఆంటీ వయసున్న... అదీ ఆనిడకు పెళ్లి కూడా అయి వుండవచ్చు. తను ప్రేమించడమేమిటి? నాన్‌సెన్స్ అనుకుంటూ తన గదిలోకి వెళ్లిపోయాడు.

ప్రత్యూష్ బ్రహ్మచారి. మంచి సింగర్. ఒంటరిగా వున్నప్పుడు తనలో తానే పాటలు పాడుకుంటూ వుంటాడు. క్లబ్‌లో పాటలు పాడుతుంటాడు. ఎంతోమంది అమ్మాయిలతో పరిచయాలున్నా ఎప్పుడూ ఇలా స్పందించలేదు.

★★★

తలుపుమీద ఎవరో కొట్టిన చప్పుడు కావడంతో ఒళ్లు విరుచుకుంటూ లేచాడు ప్రత్యూష్.

ఒక్కక్షణం సూర్యోదయం తనింట్లోనే జరిగినట్టు, ఓ మెరుపుతీగ తనముందు మెరిసినట్టు... ఆంటీ... నిన్న కొత్తగా ఆ ఇంట్లోకి దిగిన ఆంటీ.

''ఏంటీ లోపలకు రానివ్వరా?'' అడిగింది నవ్వుతూ స్టెల్లా. నైటీలో వుంది. ట్రాన్స్‌పరెంట్ అవ్వడంవల్ల లోపల పెట్టీకోట్, బ్రా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఒక్కక్షణం తడబడ్డాడు.

''సారీ... రండి...రండి'' అంటూ పక్కకు జరిగి దారి ఇచ్చాడు.

''హల్లో అయామ్ స్టెల్లా. స్టేట్స్‌నుంచి వచ్చాను. మా ఆయనకు సంబంధించిన ఆస్తుల వ్యవహారం సెటిల్ చేసుకోవడానికి వచ్చాను. ఓ ఆర్నెల్లు వుంటాను. అన్నట్లు నిన్ననే ఈ కాలనీలో అబ్బాయిలంతా ఒకటికి నాలుగుసార్లు షేక్‌హ్యాండిచ్చి పరిచయం చేసుకున్నారు. మీరు రాలేదేంటి?'' చనువుగా అడిగింది.

ఆమె అలా అడుగుతుందని అతను ఊహించలేదు.

''అదీ...అదీ...'' అంటూ నసిగాడు.

''ఓకె! మీకు మొహమాటం ఎక్కువలా వుంది. మిమ్మల్ని కూడా పరిచయం చేసుకుంటే ఈ కాలనీలో అబ్బాయిల సంఖ్య పూర్తవుతుందని పరిచయం చేసుకున్నా. అన్నట్లు మీ పక్కింటి ఆడవాళ్లు నా గురించి భయపడుతున్నారట. నేను ఎవరినీ ఎగరేసుకుపోను'' గలగలా మాట్లాడుతోంది.

★★★

ప్రత్యూష్‌కి స్టెల్లామీద అభిమానం పెరుగుతూనే వుంది. క్లబ్‌లో పాటలు పాడడం మానేసి ఆమెకోసం పాటలు పాడడం మొదలు పెట్టాడు. అతని పాటలు వింటూ అలాగే తన్మయత్వంతో వుండిపోతుందామె.

ఆమెకదే రిలాక్సేషన్.

ఒక్కోసారి అర్ధరాత్రి వరకూ ఆమెతోనే వుండేవాడు. ఆమె అంటే ఎట్రాక్షన్, ఎఫెక్షన్, ఎడ్మిరేషన్. భాషకందని భావాలెన్నో ప్రత్యూష్‌లో ఊపిరిపోసుకున్నాయి.

ఆ రోజు తొందరగా లేచాడు. ఎందుకో స్టెల్లాను చూడాలనిపించింది. వెళ్లి తలుపు మీద కొట్టాడు. తలుపు తెరుచుకుంది. తలుపు తెరుచుకున్న శబ్దం కాగానే ''ఎవరు?'' అంటూ బాత్రూంలో నుండి కేక.

''నే...నేనాంటి ప్రత్యూష్‌ని.''

''నువ్వా ప్రత్యూష్. డోర్ వేయడం మర్చిపోయాను. డోర్ వేసొచ్చి అలా కూర్చో. జస్ట్ ఫైవ్ మినిట్స్'' లోపలనుండి మాటలు వినిపించాయి.

తలుపు వేసి వచ్చాడు. మనసు మనసులోలేదు. బాత్రూంలో షవర్ సౌండ్ వినిపిస్తోంది. స్టెల్లా స్నానం చేస్తోంది. పది అడుగులు ముందుకేస్తే బాత్రూమ్.

స్నానం చేస్తున్న స్టెల్లాను ఊహించుకోగానే అతనిలో ఏదో తెలియని ప్రకంపన. ఆ ఉద్విగ్నత అతనిలో సభ్యతను తొక్కిపెట్టింది. మెల్లగా బాత్రూం దగ్గరికి వెళ్లాడు. కీహోల్ నుండి ఓ కన్ను పెట్టి చూసాడు.

అంతే... అంత చలిలోనూ అతని మొహమంతా చెమటలు పడుతున్నాయి. ఎక్కడో షాక్ కొట్టినట్టు... షవర్ కింద నిలబడి స్టెల్లా కాదు ఓ పాలరాతి సౌందర్యం. ఓ మెరుపు. ఒంటిమీద నూలు పోగు లేకుండా షవర్‌బాత్ నుండి నీళ్లధార తలను ముద్దాడి అలా ఆమె మెడదీదకి జారి ఇంకా కిందకి ఆమె వక్షద్వయాన్ని స్పృశించి అలా అలా ఆమె నున్నటి తెల్లటి శరీరం మీద జారుతూ ఆమె నాభిలోకి...

అతని ఒళ్లంతా స్వేదం అలుముకుంది. కళ్లముందు ప్రపంచమంతా స్టెల్లాయే నిండినట్లు అనిపిస్తుంది.

ముడతలు పడ్డ ఆ నడుం. అక్కడే బ్యూటీస్పాట్‌లా ఆ పుట్టుమచ్చ. అలా అలవోకగా సబ్బుతో కాళ్లు రాసుకుంటోంది. అలా ఆమె వున్నప్పుడు అతనికి ఇంద్రధనుస్సు గుర్తుకువచ్చింది.

మెల్లగా వెనక్కి వచ్చాడు.

అయిదు నిముషాల తరువాత స్టెల్లా నైటీలో వచ్చింది.

''సారీ! లేటయింది. నీకు తెలుసుగా! ఆడవాళ్ల స్నానం, సౌందర్యం వాటికి చాలా టైమ్ తీసుకుంటారు.''

ప్రత్యూష్‌కు ఆ మాటలు వినిపించడంలేదు.

''ఏయ్! ప్రత్యూష్ ఏమిటది?''

ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు.

''అదీ... అదీ అదే ఆ పుట్టుమచ్చ చాలా అందంగా వుందాంటీ''

## A జోక్స్

ఎందుకు

''ఏమేవ్ ఆ పనిమనిషిని ఒక కంట కనిపెడుతుండు. డబ్బులు తీసి జాకెట్లో దాచేస్తున్నట్లుంది.'' అని అన్నాడు భర్త, భార్యతో.

''ఆ పనేదో మీరే చేస్తున్నారుగా, ఇంక నేనెందుకు'' వెటకారంగా అంది భార్య.

-పి.శ్రీనివాసువర్మ (మరుపల్లి)

★★

అలవాటు

శోభనం రాత్రి అడిగాడు చంద్రం ''లైటార్పేయనా?'' అని.

''వొద్దు నాకు మొదట్నుంచీ ఇలాగే అలవాటు'' సిగ్గుగా చెప్పింది రమణి.

-చందూవంశీ (నంద్యాల)

ఒక్క-క్షణం విభ్రాంతిగా చూసింది.

తన నడుం వంపులో వున్న పుట్టుమచ్చ గుర్తొచ్చింది.

ప్రత్యూష్‌వైపు పరిశీలనగా చూసింది.

ప్రత్యూష్ తల దించుకున్నాడు.

★★★

ఆ సంఘటన తరువాత ఒక రోజంతా భయంగా ఇంట్లోనే వుండిపోయాడు. రెండోరోజు స్టెల్లానేవచ్చింది.

''అయాం సారీ ఆంటీ'' అన్నాడు సిగ్గుగా.

''ఇట్సాల్ రైట్. అవునూ ఇంతవరకూ ఎంతమంది ఆంటీల పుట్టుమచ్చలు చూసావ్?''

ఉక్రోషంగా తలెత్తాడు.

''నేను అలాంటివాడ్ని కాదు. మీరంటే...''

''నేనంటే?''

''మీరంటే''

''చెప్పు ఫర్వాలేదు''

''ఇష్టం''

ఆమె ఏమంటుందోనని భయపడ్డాడు.

కానీ ఆమె చాలా తేలిగ్గా తీసుకుని ''దానికేముంది ఇప్పుడు''

''మీ పక్కన కూర్చుని కబుర్లు చెప్పాలనిపిస్తోంది''

''ఓకే'' అంటూ అతని పక్కనే కూర్చుంది.

''సినిమా హాలులో మీ పక్కన కూర్చుని సినిమా చూస్తూ మీ భుజం మీద తల వాల్చాలనిపిస్తోంది.''

ఆ రోజే అతన్ని సినిమాకు తీసు కెళ్లింది. అతని కోరిక తీర్చింది.

''మీ ఒడిలో పడుకుని ఆ బ్యూటీ స్పాట్ మీద ముద్దు పెట్టుకోవాలని పిస్తోంది''

ఆ కోరికా తీర్చింది.

''మిమ్మల్ని...మిమ్మల్ని '' అంటూ ఆమె ఒడిలో పడుకుని ఆమె నడుం వంపులో తలపెట్టి ఆమె నడుం చుట్టూ చేయివేసి ''రేపేలాంటిది చేయాలనిపిస్తోంది'' చెప్పాడు కాస్త ధైర్యంచేసి.

ఆమె రియాక్టవుతుందని భయపడ్డాడు. కానీ చాలా క్యాజువల్‌గా ''నాట్ నౌ డార్లింగ్'' అతని నుదుటిమీద ముద్దు పెట్టుకుంటూ అంది.

''మరెప్పుడు?''హుషారుగాఅడిగా డు.

''చెప్తాను. బట్ నాట్ నౌ డార్లింగ్'' మళ్లీ అంది.

★★★

ప్రత్యూష్ స్టెల్లాల మధ్య సాన్నిహిత్యం పెరిగింది. ఆమె పనులన్నీ దగ్గరుండి చేసేవాడు. ఆరునెలలూ ఆరు నిముషాల్లా గడిచాయి.

ఆ రోజు రాత్రి తొమ్మిది గంటలకు ప్రత్యూష్ రూమ్‌కి వచ్చింది స్టెల్లా.

ప్రత్యూష్ ఆశ్చర్యపోయాడు.

''వెంటనే నువ్వు నా రూమ్‌కి రా'' అని చెప్పింది.

★★★

తొమ్మిదిగంటల అయిదు నిముషాలకు ఆమె ఇంట్లో వున్నాడు.

''రా ప్రత్యూష్! మరో ఇరవై నిముషాల్లో నేను ఇక్కడనుంచి వెళ్లిపోతున్నాను శాశ్వతంగా. మళ్లీ ఎప్పుడు వస్తానో తెలియదు. ఇన్నాళ్లు నాట్ నౌ డార్లింగ్ అన్నాను. ఇప్పుడు నేను రెడీ. ఇంకా ఇరవై నిముషాలు టైముంది. నీ ఇష్టం. నేనేమీ అడ్డు చెప్పను'' అంటూ మంచం మీద పడుకుంటూ చీర కొంగు తప్పించింది.

ఒక్క-క్షణం అర్థంకా లేదు. అర్థం అయిన వెంటనే ఆమెపై చేరిపోయాడు. ఆమె మెడవంపులో ఆటలాడుకు న్నాడు. ఆమె ఎదను తన పెదాలతో స్పృశించాడు.

''ప్రత్యూష్! నువ్వంటే నాకిష్టం. ఆ ఇష్టానికి కారణం నీ నిజాయితీ కావచ్చు. నీ నవ్వు కావచ్చు. నీ అమాయకత్వం కావచ్చు. లేదా నీ పాటలు కావచ్చు. చూడు నా కోసం నువ్వు ఇక్కడికి రాకపోవచ్చు. నా శరీరం కోసం రావచ్చు. నా శరీరంలోని ప్రతి భాగాన్ని స్పృశించి అదిగో నిన్ను కవ్వించే హృదయ భాగం, కసిగా రెచ్చిపో. కానీ అక్కడ నా భర్త సిగరెట్‌తో పెట్టిన వాతలుగానీ, ఆ గుండెల్లో గూడుకట్టు కున్న బాధను గానీ చూడవద్దు. కమాన్. అలా కిందకి రా. స్వర్గాన్ని చూడు. కానీ అక్కడక్కడ నా భర్త ప్రకృతిసిద్ధమైన అందానికి వికృతంగా పెట్టిన వాతలు చూడొద్దు. నీ అమాయకత్వానికి నేను ఈ క్షణం కరిగిపోతున్నాను'' స్టెల్లా మాట్లాడు తూ వుంది.

ప్రత్యూష్ దిగ్గున లేచాడు.

''ప్రత్యూష్''

''వొద్దాంటీ''

''ప్రత్యూష్''

ఆమె ఒడిలో తల పెట్టుకుని ఏడుస్తున్నాడు ప్రత్యూష్. తన చేతులతో ఆమె నడుమును చుట్టాడు. కామోద్రేకం తో కాదు. తనెక్కడ విడిచి వెళ్తుందోనని అభద్రతాభావంతో.

ఇన్నాళ్లు... కేవలం మనసుతో నిమిత్తం లేకుండా నీ అందాన్ని ఆస్వాదించాలను కున్నాను. కానీ వద్దు... మీ ఒడిలో పడుకున్న ఈ ఆనందం చాలు. సారీ.. నాట్ నౌ డార్లింగ్ అని నేను అంటున్నాను. మీ రాక కోసం ఎదురు చూస్తా. అది రోజులైనా సంవత్సరాలైనా ఈ తీపి జ్ఞాపకం చాలు. మీ శరీరాన్ని జయించానన్న తృప్తికన్నా మీ మనసును జయించానన్న తీపి స్మృతి నాకు మిగిల్చింది. నాట్ నౌ డార్లింగ్ సారీ''

అతను అలాగే ఆమెను పట్టుకుని వుండిపోయాడు. ఆ స్పర్శలో మోహభావాన్ని మించిన మరో ఆత్మీయతాభావం కదులుతోంది!

**అతని మొహమంతా చెమటలు పడుతున్నాయి. ఎక్కడో షాక్ కొట్టినట్టు...ముడతలు పడ్డ ఆ నడుం. అక్కడే బ్యూటీస్పాట్‌లా ఆ పుట్టుమచ్చ. అలా అలవోకగా సబ్బుతో కాళ్లు రాసుకుంటోంది. అలా ఆమె వున్నప్పుడు అతనికి ఇంద్రధనుస్సు గుర్తుకువచ్చింది. ఒంటిమీద నూలు పోగు లేకుండా షవర్‌బాత్ నుండి నీళ్లధార తలను ముద్దాడి అలా ఆమె మెడదీదకి జారి ఇంకా కిందకి ఆమె...**



## ఫ్లాష్ పాయింట్

కేవలం అందాల సొగసరిగానే కాక జూహీ తన నటనా సామర్థ్యాన్ని నిరూపించే చిత్రం 'యస్ బాస్' చిత్రం హిట్ కావడంతో తన కెరీర్‌కి ఫ్లాష్ పాయింట్‌గా నిలిచింది. జూహీచావ్లా తన కెరీర్ బాడ్‌పీరియడ్‌గా ఉన్నందున 'యస్ బాస్' తరువాత చిత్ర రంగానికి గుడ్ బై చెప్పి పెళ్ళి చేసుకుని గృహిణిగా స్థిరపడాలని నిశ్చయించుకుంది. కానీ జూహీచావ్లా మెడలో మంగళసూత్రం పడే ఘడియలు ప్రస్తుతం లేనందున తను నటించిన 'యస్ బాస్' చిత్రం సూపర్‌డూపర్ హిట్ అయ్యింది. దీనితో నూతనోత్సాహంతో పెళ్ళికి ఫుల్‌స్టాప్ పెట్టి కొత్తచిత్రాలు అంగీకరించడం మొదలుపెట్టింది.

-మానస